# నాగరాజు

అనగా అనగా ఆంధ్రదేశంలో పినాకినీతీరాన్న, సింహపురి పెరుమాళ్ళదేవాలయమండపంలో ప్రతి సాయంత్రం చిలుమబ్బులన్నీ కరిగిపోయే దివ్యవీణాగానం వినిపించేది. దేశ దేశాల్నుంచి ఆ అమృతస్వరాలు వినేటందుకు వృద్ధులు, యువకులు సుకుమార హిమశీగాత్రులు, అంతా వచ్చి పులకరాలతో తన్మయత్వంపొందేవారలు. మండపంలోనూ మెట్లమీదను రంగురంగుల వస్త్రాలతో వెన్నెట్లో విరిగబడే సముద్రపు కెరటాల్లా చిత్రమైపోయేవారు, కొన్ని నయనాలు నిమీలితములై పాడ్యమినాటిచంద్రవంకలా చెమరించేవి. విస్ఫారితనయనాలు కొన్ని చైతన్యంవదలి బంగారు కిరణాల నీటిలో మెఱచి విహరించే చేపలరీతిగా తళుకులాడేవి.

ఆ మండపంమీద సౌందర్యంముద్దపోసిన ఓయావనుడు దంతం, మంచిగంధంతీగెలుసాగిన వీణ మేళవించి, గౌరీశంకరశృంగంపై మంచుమరిగే విమలగాంధర్వం జగన్మోహనం చేసేవాడు. బంగారంఒలిసేఒళ్ళు, తెలుగుపల్లవుల వేంగీపురం—ఏనుగుల కుంభస్థలాల్లాంటిభుజాలు, పర్వత సానువువంటి వెడదరొమ్ము, నల్లటి ఉంగరాలజుట్టు, చిలక ముక్కు, విశాలమైన ఫాలం. ఆ పడుచుపాటగాడు, వీణ—వయ్యారంగా వల్లెవాటు వేసుకొని, చిక్కుడుకాయల్లాంటి వేళ్ళతో తీగెలుసవరించి, మెట్లునొక్కుతూ వీణపాడు

తుంటే, పేరుపొందిన గాయకులు, వైణికులు వినటానికివచ్చి, దినందినం ఆ పట్టణంలోనే నిల్చిపోయేవారు.

సహజసంగీతరసోద్రేకంకల యువజనులు ఆగీనిపాటలు విని, ఆయన్ని గురువుగా యెంచుకొని, ఆమోస్తరుగా వీణెలు మేళవించి, ఇళ్ళదగ్గిర సంగీతం నేర్చుకుంటూఉండేవారు.

అక్కడికి ఒక పరాయిదేశంమనిషి వచ్చి భయంకరంగా ఆకర్షించే కెంపుకళ్ళతో, ఊగిపోతూ పాట వినేవాడు. ఆతని ఆకుపచ్చని తళుకుపంచెకూడా ఆ సంగీతం వినేటట్లే కనబడేది.

## 2

ఒక సంధ్యాకాలంలో— ఆ వీణాధరుడు హాయిమను కొత్తపాట ఒకటి మోహనమైన గాత్రంకలిపి తీగలపై ప్రయోగించినాడు. సభ్యులందరూ పరవశులైపోయినారు.

చిరునవ్వులో ఆ పాటకాడు అందరినీ చూచి, పరాయిదేశంమనిషిపై చూపునిలిపి, 'ఓ నాగరాజా! నే పాడే ఈ నూత్న ఫణితులలో అపశ్రుతి ఏమాత్రం కలిగినా, ఈ నా కుడిచెయ్యిపై కాటేసి, నన్ను దహింపవలసింది' అని అడిగాడు. గుండెలుపగిలే పామునవ్వులో ఆ పరాయిదేశం మనిషి లేదన్నట్లు తలతిప్పాడు. ఒక్కనిమేషం నిర్మల నీలాకాశంవైపు చూపులు పోనిచ్చి కన్నులరమూతలువడగా, స్ఫటికంలాంటిచెక్క వీణాదండాని కానించి, ఒక్క విచిత్ర రాగం ఆలాపంచేశాడా బాలమూర్తి. కొండపాలాల్లో పరుగులెత్తే వాగుల పాటలు నిశ్శబ్దంలోంచి బయలుదేరినై.

ఉదయం మంచుగుళికలు చెట్ల లేతజిగురుఆకులనుండి క్రింద సెలయేటి నీటిలో తాళంరీతి పడి మారుమ్రోగాయి. వృక్షముల గానమైనది. సాంధ్యరాగాలలో జీరలు పోయి, తీగెలు సాగి, పల్లవలై తలపుల కలుములైనది. గంభీరసముద్రవీచికల హోరైంది. శథల పాడింది. బుక్కలై ఘనరాగమైపోయింది. సర్వమహామండలాలు ఊగించి, ఒక్కమారాగి, తళుక్కున తారాలోకమై మాయమైంది ఆ పాట.

## 3

ఈ గానాలసుడిలో తన్మయుడైపోయి, ఆ పరాయి దేశం మనిషి కన్నులే చెవిగా విన్నాడు. ఇటునటు తాండవించిపోయాడు.

ఆ సమయంలో, అతనిశిరస్సువెనక మూడు సర్ప శిరస్సులు బయలుదేరాయి. ఆ తలల్లో మణికిరీటాలు పొడసూపినై.

ఆ సమూహంలోంచి ఆజానుబాహుడైన ఒకవృద్ధతాపసి లేచాడు. అతనిజడలు పాలసముద్రం ప్రవాహాలైనై. అతని పాడుగాటిగడ్డం వెన్నెల్లో ప్రయాణంచేసే తెల్లని మబ్బయింది. మహాసత్వం తెలిపే తీక్ష్ణదృష్టిలో ఆ పడుచుపాటకుని చూచి 'అబ్బాయీ! కొన్ని మహాత్ముల కీర్తనమా నీ పాటలో అపశ్రుతి దోషముందా? నాదానందానికి లోపముందా? అని కళాప్రకృతిదోషపరిష్కారమూర్తియైన ఈ పాముల రాజు నడిగావు' అని పరాయి దేశం మనిషిని చూచి, "ఓ నగరాజా! ఈ గానగర్వసంగీతములో అతులిత దివ్యానందం

ఏ పక్కనుంచి వస్తుంది? పూర్వసంప్రదాయాలన్నీ త్యజించి,
హేయమైన మాత్నశక్తులు సృజించాడు, గాంధర్వస్మృతి
దోషుడయిన ఇతనికి మరణమే శిక్ష" అని ఊరుకొన్నాడు.

ఆమాటలకంతా హాహాకారంచేశారు. ఆ పరాయి
దేశంమనిషి వణికిపోయాడు. దీనంగా అతనికేసి చూశాడు.
తలవాల్చి ఒక నిమేషం ఆలోచించాడు. బుస్సుమని
నిట్టూర్పువుచ్చాడు. ఇంతలో ఆ పరాయిదేశంమనిషి క్రోధ
మూర్తిఅయ్యాడు. చూస్తూండగా, అతడు కరిగిపోయాడు.
దేహమంతా, తళుకుతళుకుల పొడలున్న సర్పదేహమయింది.
మనిషితల మాయమయింది.

ఎఱ్ఱజీరల నాలుకల ఆడిస్తూ మూడుఫణాలు ఛత్రా
లయ్యేటట్లు ఆడిపోయినవి

# 4

తేజస్సునిండినమోములో చిరునవ్వులు తాండ
వించగా, ఆ బాలకుడు కాటుకై సూర్యకిరణంలాంటి తన
చేయి ముందుకుచాపాడు. ఆరుధనువుల పొడవైన దేహం ఆడి
చుట్టలుచుట్టుకొంటూండగా బుస్సుమని, ఆ నాగరాజు పడ
గలు వెనకకుపోనిచ్చి, మెరుపులా కాటువేయబోయే చిటి
కలో లోకాలుకదిపే తీగ పాటలస్వనంలో "ఆగు" అని
మాటలు వినబడ్డాయి. ఆ మండపంమీద ఒక స్తంభాన్ని
ఆనుకొని దినదినమూ పాట వినడానికివచ్చే ఒకబాలిక దివ్య
సౌందర్యగాత్ర పద్మంలాంటి చెయ్యిచాపి, నాగరాజును
ఆగుమని సన్నచేసింది. శృతులన్నీ మురిసిపోయే చూపులతో

ఆ తపసినిచూచి, 'ఓ పూర్వసంప్రదాయీ, ఈ కుమారుని నూతన సంప్రదాయము ని పూర్వసంప్రదాయమున కప శ్రుతి తీసికొనిరాలేదు. ఈతని క్రొత్తపోకడలు అద్భుతానందం ఇస్తున్నవి. నీ పూర్వసంప్రదాయమంతా అనేక యుగాలలో, అనేజ కళామూర్తుల క్రొత్తఫక్కీలతో నిండి వున్నవే. వెనుకటిమార్గముల కేమాత్రము అపశ్రుతిరాని క్రొత్తదారులు ఉత్కృష్టమైనవి. అనేక సంప్రదాయకర్తల వలె ఈ నూతన సంప్రదాయానికీతను మూలపురుషుడు. కళాధిదేవిక ఆనందాత్మయైన నా కితడీ నూతన కుసుమం అర్పించాడు. అది ప్రేమతో అంగీకరిస్తున్నాను' అని ఆమె వీణాపల్లవపాణియై వెలుగుల అంతర్హిత అయిపోయింది.

"ఓ కళాకుమారా! నువ్వు నవ్యమూర్తివి. నీ పాటలు లోకంలో వెదజల్లు నీదివ్యగీతికానాదం ప్రణయాలు గురియై నది జోలల్లో పాపల నూపనియ్. అనంతసత్వాల అవతరింపనియ్." అని తపసి ఎక్కడికో పోయాడు. ఆ పరాయిదేశం మనిషి, ఇంతలో మాయమైపోయాడు.

—*—